# విభిన్నదర్శకుడు కృష్ణవంశీ..!



తనదైన శైలిలో చిత్రలకు దర్శకత్వం వహిస్తూ, హిట్టూ, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా, ప్రేక్షకులచేత ఆదరించబడుతున్న వెరైటీ దర్శకుడు కృష్ణవంశీ 1962 జూలై 28 న జన్మించారు. తాడేపల్లి గూడెంలో బి.యస్.సి.చేసి, ఆగ్రా యూనివర్సిటీలో అగ్రికల్చరల్ ఎకనమిక్స్‌లో యమ్.ఎ. చేశారు. ఆ తర్వాత సినీ పరిశ్రమకు వచ్చారు. నాగార్జునతో "నిన్నే పెళ్ళాడుతా" అనే ఎవర్‌గ్రీన్ బ్లాక్‌బస్టర్ చిత్రానికి దర్శకత్వం వహించినా, తన సొంత డబ్బుతో "సింధూరం" అనే చిత్రాన్ని తీసినా అది కృష్ణవంశీకే చెల్లింది. అమదరి దర్శకుల్లాగా ఒక ఫార్ములాను పట్టుకుని సినిమా తీయటం, వేరే దర్శకుల్ని కాపీ కొట్టటం తనకి చేతకాని పనులు. కృష్ణ వంశీ సినీ పరిశ్రమకొచ్చి ఇన్ని సంవత్సరాలైనా తీసిన సినిమాళు మాత్రం కొన్నే. రాశి కన్నా వాసిని నమ్మే దర్శకులు కృష్ణ వంశీ అని దిన్ని బట్టి తెలియటం లేదూ...?



నాగార్జున హీరోగా"శివ" చిత్రానికి దర్శకత్వం వహించిన ట్రెండ్ సెట్టర్ రామ్‌గోపాల్ వర్మ దగ్గర కృష్ణవంశీ అసిస్టెంట్‌గా పనిచేశారు. అందరూ అనుకున్నట్టుగా "గులాబి" కృష్ణవంశీ దర్శకత్వం వహించిన తొలిచిత్రం కాదు. ఆయన దర్శకత్వం వహించిన తొలిచిత్రం "మనీ...మనీ". దాని తర్వాత "అనగనగా ఒక రోజు". ఈ రెండు చిత్రాలకూ నిర్మాత రామ్‌గోపాలవర్మ అయితే కృష్ణవంశీ వీటికి ఘోస్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయన దర్శకుడుగా "గులాబీ" చిత్రానికి తొలిసారిగా పేరు వేయించుకున్నారు.

తొలి బ్రేక్ సూపర్ హిట్ కోసం ఎదురు చూస్తున్న ప్రిన్స్ మహేష్ బాబుకి "మురారి" వంటి బ్యూటిఫుల్ చిత్రాన్నిచ్చిన ఘనత కృష్ణవంశీకే దక్కుతుంది.ఆ చిత్రంలో ఏనాడో ఫేడవుట్ అయ్యిన సీనియర్ గాయని జిక్కీ చేత మురారి చిత్రంలో "అలనాటి బాల చంద్రునికన్నింట సాటి"అనే పాట పాడించారు. ఆ పాట ఎంత హిట్టయ్యిందంటే ఇప్పటికీ ప్రతి పెళ్ళి వీడియోలో ఆ పాటను పెట్టుకుంటారు.

తనే నిర్మాతగా మారి తన స్నేహితులు రవితేజ. బ్రహ్మాజీలను హీరోలుగా పరిచయం చేస్తూ దర్శకత్వం వహించిన "సింధూరం" చిత్రం కమర్షియల్‌గా పెద్ద హిట్ కాకపోయినా, ఒక మంచి చిత్రంగా సినీవిమర్శకుల ప్రసంశలందుకుంది. అలా ఆ చిత్రంతో హీరోగా పరిచయమైన రవితేజ ఈ రోజు ఏ స్థాయిలో ఉన్నాడో అందరికీ
తెలిసిందే. ఆయన దర్శకత్వం వహించిన మరో మంచి చిత్రంఅ "అంత్పఃపురం". ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, సౌందర్య, శారద, సాయికుమార్, జగపతిబాబు తమలోని నటవిశ్వరూపాన్ని చూపించారు. ఆ గొప్పదనం దర్శకుడు కృష్ణవంశీకే చెల్లింది. ఇక "ఖడ్గం" చిత్రంఎమత పెద్ద హిట్టో దాని గురించి వేరే చెప్పక్కర్లేదు.



తొలిసారి తెలుగు సినీ పరిశ్రమలో అత్యున్నత సాంకేతిక విలువలతో, భారీ ఖర్చుతో తానే స్వీయ దర్శకత్వంలో నిర్మించిన "శ్రీఆంజనేయం" కమర్షియల్‌గా హిట్ కాకపోయినా అలా లేటెస్ట్ టెక్నాలజీతో చిత్రాన్ని తీయాలనుకునే వారికి ఆ చిత్రం మార్గదర్శక చిత్రంగా నిలిచింది. ఆ తర్వాత "డేంజర్". ఇది ఊరూ, పేరూ తెలియని నలుగురు యువకులతో తీసిన ఒక సాంకేతిక ప్రయోజనాత్మక చిత్రం. సహజ సిద్ధమైన తెలుగులో నిర్మించబడిన తొలి చిత్రంగా దీన్ని చెప్పొచ్చు. ఇప్పుడు యన్.టి.ఆర్. హీరోగా, ఇలియానా, ఛార్మి హిరోయిన్లుగా, దుర్గా ఆర్ట్స్ పతాకంపై, డాక్టర్ కె.యల్. నారాయణ నిర్మిస్తున్న "రాఖీ" చిత్రానికి కృష్ణవంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం గురించి ఆయన అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారనేది నిజం. అలాంటి
కృష్ణవంశీ జన్మదినాన ఆయనకు తెలుగు వన్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతోంది.